GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

టి- మీడియా న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
GST IN - 36FDKPS 1308PZX
అన్ని పార్టీలు వారికి రాజకీయ ఉపన్యాస పాయింట్స్
- ప్రత్యేక (డిజిటల్, ప్రింట్) సంచికలు
- సోషల్ మీడియా సర్వీసెస్
- పత్రికలకు వార్తలు, స్టోరీలు
- అన్నిరకాల యాడ్స్ డిజైనింగ్
tmedia.net.in, epaper.tmedia.net.in, News Agency & Media Consultancy, Youtube Channel, Facebook, Instagram, Twitter
ప్రెస్‌మీట్ ఏర్పాటు, ప్రెస్‌నోట్లు తయారీ, ప్రత్యేక దిన పత్రిక డిజిటల్ ఎడిషన్‌లు కోసం
దేశంలో ఎక్కడి వారు అయిన సంప్రదించండి :
8919710365 కు కాల్ చేయండి

సంపుటి : 7 | సంచిక : 356 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శనివారం 05.07.2025 | పేజీలు : 3

## విపత్తుల నష్టాల తగ్గింపుకు సన్నద్ధం

- వరద ఉధృతిని సమర్థవంతంగా అంచనా
- నీటి నిల్వలను నిరంతరం పర్యవేక్షించాలి
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




**టీ మీడియా, జూలై 4 ఖమ్మంబ్యూరో :**వరద విపత్తుల నిర్వహణకు పూర్తి స్థాయి లో సన్నద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఎన్.డి.ఎం.ఏ. జాయింట్ అడ్వైజర్ నావల్ ప్రకాష్, అడ్మినిస్ట్రేషన్ అండర్ సెక్రటరీ అభిషేక్ బిశ్వాస్, డి.ఎం. కన్సల్టెంట్ డాక్టర్ వజీం ఇక్బాల్, తెలంగాణ రాష్ట్ర డిస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ కన్సల్టెంట్ గౌతం కృష్ణ తేజ, బి. అనుపమ, టి.జె. సంద్ర, సంబంధిత అధికారులతో కలిసి శుక్రవారం జిల్లా విపత్తుల నిర్వహణ

మిగతా 3లో..

## పార్టీ నేతలతో కేసీఆర్ సమావేశం..

- ప్రభుత్వ పనితీరుపై ఫీడ్ బ్యాక్



**టి మీడియా,జూన్ 4, హైదరాబాద్ బ్యూరో** :సాధారణ వైద్య పరీక్షల నిమిత్తం గురువారం( జులై 03)న సోమాజీగూడలోని యశోద హాస్పిటల్‌లో అడ్మిటయిన బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కలిసి పరామర్శించేందుకు పలువురు పార్టీ నేతలు హాస్పిటల్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయనను కలిసి ఆరోగ్యం పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారితో అధినేత కేసీఆర్ ఇష్టాగోష్టి నిర్వహించారు.రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిస్థితులపై వారితో ఆయన చర్చించారు. రైతులకు యూరియా, ఎరువుల లభ్యత, వ్యవసాయం, సాగునీరు, తదితర ప్రజా సమస్యలు, వర్తమాన అంశాలపై పార్టీ నేతలు, ఉద్యమకారులతో నుంచి మాజీ సీఎం కేసీఆర్ ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ముఖ్యంగా ఎరువుల కొరత, బనకచర్ల విషయంలో ప్రభుత్వ వైఖరి వంటి అంశాలను పార్టీ నేతలు అధినేత దృష్టికి తీసుకువెళ్లినట్లు సమాచారం.మరోవైపు తనను కలిసేందుకు వచ్చిన పార్టీ నేతలకు కేసీఆర్ తన ఆరోగ్య పరిస్థితిని వివరించారు. ప్రస్తుతం తన ఆరోగ్యం నిలకడగా ఉన్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావుతో పాటు పలువురు పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ కీలక నేతలు పాల్గొన్నారు.అయితే గత రెండ్రోజులుగా నీరసంగా ఉండడంతో తన వ్యక్తిగత వైద్యుడి సలహామేరకు మాజీ సీఎం కేసీఆర్ గురువారం సాయంత్రం సోమాజిగూడలోని యశోదా హాస్పిటల్‌కు వచ్చారు. ఆయన్ను పరీక్షించిన వైద్యులు గురువారం రాత్రి 9.30 గంటలకు ఆయన ఆరోగ్య పరిస్థితిపై హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. నీరసంగా ఉండడంతో కేసీఆర్ హాస్పిటల్‌కు వచ్చారని.. ప్రస్తుతతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు చెప్పారు.

## వచ్చే ఎన్నికల్లో...

# 100 సీట్లు గెలిచి అధికారంలోకి



### 15 లోక్‌సభ సీట్లుకుడా నాదే బాధ్యత

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**టి మీడియా,జూన్ 4, హైదరాబాద్ బ్యూరో :**

వచ్చే ఎన్నికల్లో 100 అసెంబ్లీ సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తామని, అందులో ఒక్క సీటు తక్కువ వచ్చినా తనదే బాధ్యత అని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో 15 లోక్‌సభ సీట్లు తప్పకుండా గెలుస్తామని సీఎం ధీమా వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన ప్రసంగంతో పార్టీ నేతలు, కార్యకర్తలను ఉర్రూతలూగించారు. తమకు ఎదురులేదని భావించిన కల్వకుంట్ల గడీని బద్దలు కొట్టామని ఆనందించారు. ప్రతి గుండెను తడుతూ ప్రజాపాలన సాగిస్తున్నామని, ఇదే తరహా పాలన రాబోయే రోజుల్లోనూ సాగుతుందని వివరించారు. కాంగ్రెస్ పాలన మూణ్నాళ్ల ముచ్చటే అని, తామంతా కొట్టుకుంటామని కలసి ఉండలేమని విపక్షాలు చేసిన ఆరోపణలను తప్పని నిరూపించామన్నారు. కాంగ్రెస్ నేతలు ఐకమత్యంతో పని చేస్తూ



అపోహాలను పటాపంచలు చేశారని నేతలకు దిశానిర్దేశం చేశారు.రైతు రాజ్యం ఎవరు తెచ్చారో ఎక్కడైనా చర్చ చేసేందుకు సిద్ధం, చర్చకు ఎవరొస్తారో రండి.. కేసీఆర్, మోదీ, కిషన్‌రెడ్డి ఎవరొచ్చినా సరే.. మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తున్నాం.. వారిని వ్యాపారవేత్తలుగా మారుస్తున్నాం.” – రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రిజనగణనతో పాటు కులగణన చేస్తామని, ఎస్సీ వర్గీకరణ చేస్తామని గతంలో రాహుల్‌గాంధీ మాట ఇచ్చారని, హామీ ఇచ్చినట్టుగానే ఏడాదిలోపే కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసి చూపించామని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. 18 నెలల్లో దేశానికే ఆదర్శంగా నిలిచేలా తెలంగాణ మోడల్ ఆవిష్కరించామన్నారు. ఈ సమయంలోనే కష్టాలు వచ్చాయని, ఒడిదొడుకులు వచ్చాయని, అయినా అన్నింటిని అధిగమించి ముందుకెళ్తున్నామని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కారణం కార్యకర్తలే : జై బాపు, జై భీం, జై సంవిధాన్ పేరుతో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్లాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కారణం పార్టీ కార్యకర్తలేనని ప్రశంసించారు. రేవంత్‌రెడ్డి, భట్టి అందరూ కలిసికట్టుగాపార్టీనిఅధికారంలో తీసుకు వచ్చారని, కేసీఆర్‌ను ఓడించి రాష్ట్రంలోకాంగ్రెస్‌పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చారనికి తాబిచ్చారు. గతంలో రైతులు, మహిళలు, నిరుద్యోగులను బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ మోసం చేశారని ఖర్గే మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు సన్నబియ్యం, రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో రూ.8,200 కోట్లు జమ చేశామన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పార్టీ నెరవేరుస్తోందని తెలిపారు. దేశంలో తొలిసారి కులగణన చేపట్టింది తెలంగాణ ప్రభుత్వమేనని, బీసీల రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందని గుర్తుచేశారు.

### ఇంచార్జ్ మంత్రులపై ...

# సీఎం రేవంత్ అసంతృప్తి

- జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై కీలక కామెంట్స్..
- పీసీసీ చీఫ్‌కు ఈనెల 30 డెడ్ లైన్:ఖర్గే



**టి మీడియా,జూన్ 4, హైదరాబాద్ బ్యూరో:** జిల్లా ఇంఛార్జ్ మంత్రులపై సీఎం రేవంత్ రెడ్డి మరోసారి అసంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం గాంధీ భవన్ లో తెలంగాణ కాంగ్రెస్ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ (పీఏసీ) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏఐసీసీ చీఫ్ మల్లిఖార్జున్ ఖర్గే, వేణుగోపాల్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ ప్రెసిడెంట్ సహా మంత్రులు, పార్టీ ముఖ్యనేతలు పాల్గొన్నారు. కుల గణన, ఎస్సీ వర్గీకరణ, ప్రభుత్వ పాలన, స్థానిక సంస్థల ఎన్నికలు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై పీఏసీలో ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాల ఇంఛార్జి మంత్రుల పనితీరు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపై కీలక కామెంట్స్ చేశారు.జూబ్లీహిల్స్ ఎన్నికలపై దృష్టిపెట్టాలని రేవంత్ అన్నారు. ఉప ఎన్నికల్లో మూడు పార్టీలు కలిసి ఎన్నికలకు వచ్చే అవకాశం ఉంది. ఉప ఎన్నికను సమర్ధవంతంగా ఎదుర్కోవాలి. క్రమశిక్షణ విషయంలో సీరియస్ గా ఉండాలి. పార్టీ పదవులు వెంటనే భర్తీ చేయాలి. పార్టీ కమిటీలలో అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యతఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ క్రమంలో జిల్లాల ఇంచార్జి మంత్రులపై రేవంత్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇంచార్జి మంత్రులు నెగ్లెట్ గా ఉంటున్నారు.. ఇకనుంచి పద్దతి మార్చుకోవాలని, సీరియస్ గా పనిచేయాలని సూచించారు.పార్టీ పదవులు భర్తీ చేయడంలో పీసీసీ చీఫ్ జాప్యం చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. లోకేల్ బాడీ ఎన్నికల్లో నేషనల్ నారేటివ్ బిల్డప్ చేసుకోవాలని సూచించారు. 42శాతం బీసీ రిజర్వేషన్లు ఇచ్చేందుకు సాధ్యమైనంత వరకు ప్రయత్నం చేస్తామని చెప్పారు. పార్టీ సీనియర్ నేత వీ. హన్మంతరావు మాట్లాడుతూ.. కొత్త, పాత నేతల మధ్య సమన్వయం లేదన్నారు. కొత్తగా వచ్చిన వారు పాతవారితో సమన్వయం చేసుకుంటేనే పార్టీ బలం పెరుగుతుందని వీహెచ్ సూచించారు.

ఈనెల 30 డెడ్ లైన్ పార్టీ గురించి బహిరంగ వేదికలపై ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హెచ్చరించారు. ఇవాళ టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ నేతృత్వంలో హైదరాబాద్‌లోని గాంధీభవన్?లో జరిగిన పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఖర్గే పాల్గొని మాట్లాడారు.ఏమైనా విభేదాలు ఉంటే మీనాక్షి నటరాజన్ దృష్టికి తేవాలని ఖర్గే అన్నారు. అందరినీ కలుపుకుపోవాలని, కొత్త, పాత అనే తేడా వద్దని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తప్పకుండా గెలవాలని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలిచి పార్టీ సత్తా చాటాలని చెప్పారు.పార్టీ పదవులు, ప్రభుత్వ పోస్టుల భర్తీకి ఖర్గే డెడ్ లైన్ పెట్టారు. ఈ నెల 30 లోపు పోస్టులన్నీ భర్తీ చేయాలని ఆదేశించారు. పదవులు భర్తీ కాకుంటే పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్‌దే బాధ్యత అని చెప్పారు. పార్టీ కోసం బాగా పనిచేసిన వారికి పదవులు ఇవ్వాలని ఖర్గే అన్నారు.

## రాజీవ్ యువ వికాసంపై...

# నీలినీడలు

- 3 నెలలైనా పథకం అమలేది..?
- దరఖాస్తుల పరిశీలన పూర్తి




**టి మీడియా,జూన్ 4, హైదరాబాద్ బ్యూరో:** యువత స్వయం ఉపాధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం అమలుపై నీలినీడలు కమ్ముకున్నాయి. దరఖాస్తులు సమర్పించి 3 నెలలు పూర్తవుతున్నా ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో రాయితీ రుణాలతో స్వయం ఉపాధి పొందుదామనుకున్న యువత ఆశలు ఆవిరవుతున్నాయి. వాస్తవానికి జూన్ 2వ తేదీన రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాయితీ రుణాల మంజూరు పత్రాలు పంపిణీ చేయాల్సి ఉండగా, ఆఖరి క్షణంలో ప్రభుత్వం ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. రాయితీ లోన్?ల పంపిణీపై సందిగ్ధత నెలకొనడంతో దరఖాస్తుదారులు ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు.పరిశీలన పూర్తి మిగిలింది మంజూరే : యువ వికాసం పథకానికి వరంగల్? జిల్లావ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనార్టీ సామాజిక వర్గాల నుంచి మొత్తం 43,973 అప్లికేషన్లు వచ్చాయి. ప్రభుత్వం రూ.50 వేల నుంచి రూ.4 లక్షల వరకు రాయితీ రుణాల మంజూరుకు ప్రణాళికలను రూపొందించడంతో చాలా మంది రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షల యూనిట్లకే ప్రాధాన్యమిచ్చారు. దరఖాస్తులను ఆయా పంచాయతీలు, మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించారు.ఆఖరికి దరఖాస్తుదారుల సిబిల్ స్కోర్, రుణ బకాయిలను వెరిఫై చేసి ఇచ్చిన రిపోర్ట్?లు, స్థానిక ఎమ్మెల్యేలు సూచించిన లబ్ధిదారుల జాబితాల ఆధారంగా మండల, జిల్లా స్థాయి కమిటీలు లబ్ధిదారుల ఎంపికకు కసరత్తు చేస్తున్నారు. అయితే ప్రభుత్వం నుంచి తాత్కాలికంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను నిలిపివేయాలని వరంగల్? జిల్లా అధికారులకు ఆదేశాలు వచ్చినట్లుగా అధికార వర్గాల ద్వారా తెలుస్తోంది. దీంతో తదుపరి ప్రభుత్వ ఆదేశాల మేరకే పథకానికి సంబంధించి లబ్ధిదారుల ఎంపిక తుది దశకు చేరుతుందని సమాచారం.

### పాత దరఖాస్తులకు మోక్షమేది..?

గతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, వివిధ మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ పథకాలకు జిల్లాలో వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. అందులో చాలా మందికి లోన్?లు మంజూరైనా ఆర్థికశాఖలో పెండింగ్ కారణంగా డబ్బులు వారి అకౌంట్లో జమ కాలేదు. అలా అని రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు వారికి అనుమతివ్వలేదు. దీంతో అటు పాత లోన్‌లు అందక, ఇటు యువ వికాసానికి అవకాశం లేక లబ్ధిదారులు తీవ్రంగా నష్టపోతున్నారు.

# నేతలకు టార్గెట్స్, వార్నింగ్స్ ఇచ్చిన ఖర్గే



### ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని సూచన

**టి మీడియా,జూన్ 4, హైదరాబాద్ బ్యూరో** :ఒక రోజంతా హైదరాబాద్‌లో బిజీబిజీగా గడిపారు ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే. నేతలతో వరుస సమావేశాలు, పార్టీ ఆఫీస్‌లో జరిగిన ముఖ్య కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యకర్తల సమావేశంలో పాల్గొని విపక్షాలను టార్గెట్ చేశారు. అయితే పార్టీ అంతర్గత సమావేశాల్లో పాల్గొన్న ఖర్గే.. తెలంగాణ కాంగ్రెస్ నేతలకు రెండు టార్గెట్లు ఇవ్వడంతో పాటు రెండు వార్నింగ్స్ కూడా ఇచ్చారని తెలుస్తోంది.

**ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని సూచన**

ఖర్గే ఇచ్చిన రెండు టార్గెట్స్ ఎన్నికల్లో పార్టీని గెలిపించడమే. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ రెండు ఎన్నికల్లో పార్టీ విజయాలు సాధించాల్సిందే అని ఖర్గే పార్టీ నేతలకు స్పష్టం చేశారు. ఇందుకోసం పార్టీ నేతలంతా కష్టపడి పని చేయాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలు, నేతలదే అన్నారు. నేతలంతా కష్టపడి పని చేస్తే కాంగ్రెస్ గెలుపు కష్టమేమీ కాదన్నారు.

**నేతలకు సీరియస్ వార్నింగ్ ఇచ్చిన ఖర్గే**

మరోవైపు టీపీసీసీ సమావేశంలో ఖర్గే వార్నింగ్స్ కూడా గట్టిగానే ఇచ్చారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికే పదవులు వస్తాయని స్పష్టం చేశారు. ఇచ్చిన పదవులను నేతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పార్టీ నేతలు ఇష్టానుసారం మాట్లాడొద్దని ఖర్గే తెలిపారు. పార్టీ నిబంధనలకు కట్టుబడి ఒకే తాటిపై నిలవాలన్నారు. ఇక కొందరు ఎమ్మెల్యేల పనితీరుపై ఖర్గే ఫైర్ అయ్యారు. ఎమ్మెల్యేలు గ్రూప్‌లు కడితే భయపడతారని అనుకుంటున్నారని.. కానీ అది జరగదని తేల్చిచెప్పారు. పార్టీలో ఇష్టారాజ్యంగా వ్యవహరించే నేతలను పట్టించుకోబోమన్నారు.

# బుట్టలు పంపిణీ చేయాలి

## ౦చెత్త రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలి





**టీ మీడియా, జులై 4, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా వనపర్తి మున్సిపాలిటీలో ప్రజలకు చెత్త బుట్టలు పంపిణీ చేయాలి. వనపర్తి మున్సిపాలిటీలో ఉన్న 32 వార్డులలో చెత్త బుట్టలు లేక చాలా మంది ప్రజలు ప్లాస్టిక్ కవర్లో, సిమెంటు సంచులలో తీసుకుని వచ్చి మున్సిపాలిటీ చెత్త బండిలో వేస్తున్నారు.కొత్త మంది చెత్త బండికి వెయ్యకుండా మురికి కాలువలలో వెయ్యడం వలన కాలువలలో చెత్త పేరుకుతుంది. దీని వలన వర్షం నీటికి ఆటంకం ఏర్పడుతుంది. కావున మున్సిపల్ అధికారులు స్పందించి ప్రజలకు చెత్త బుట్టలు పంపిణీ చేసి ప్రతి ఇంటిలో, షాపులలో ఉన్న చెత్తను మున్సిపాలిటీ చెత్త బండిలో మాత్రమే వెయ్యాలని ప్రజలకు అవగాహన కల్పించాలి. మురికి కాలువలలో, రోడ్డు మీద వేయడం వలన వాహనదారులకు, వర్షపు నీటికి ఆటంకం ఏర్పడి దుర్వాసనతో పాటు ఈగలు, దోమల బెడద ఏర్పడుతుంది. కావున మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి బుట్టలు పంపిణీ చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. మున్సిపాలిటీలో చెత్త బుట్టల పంపిణీ అనేది చెత్త నిర్వహణలో భాగంగా ఇంటింటికీ చెత్తను వేరుచేసి సేకరించేందుకు ఉపయోగపడుతుంది. దీని ద్వారా పారిశుధ్యం మెరుగుపడుతుంది. చెత్త బుట్టల పంపిణీ ద్వారా, తడి, పొడి చెత్తను వేరుగా సేకరించే వీలు కలుగుతుంది.చెత్తను సరిగ్గా నిర్వహించడం వల్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయి.ప్రజలకు చెత్తను వేరుచేసి వేయడం వల్ల కలిగే ఉపయోగాల గురించి అవగాహన కల్పించడం, చెత్త నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం చాలా అవసరం. అప్పుడే చెత్త రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దాతాం.

# ఆఖరి మృతదేహం తీసేవరకు చర్యలు

## -సీఎస్ ముందు కన్నీళ్లు పెట్టుకున్న బాధిత కుటుంబాలు



**టి మీడియా,జూన్ 4,సంగారెడ్డిబ్యూరో:** జిల్లా పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనలో ప్రాణాలు కోల్పోయినవారి సంఖ్య 39కి చేరింది. తీవ్రంగా గాయపడిన ధ్రువ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భీమ్‌రావు అనే కార్మికుడు చనిపోయినట్టు ఆస్పత్రి వైద్యులు తెలిపారు. మహారాష్ట్రకు చెందిన భీమ్‌రావు మృతదేహాన్ని లాంఛనాలు పూర్తిచేసి వారి కుటుంబసభ్యులకు అందజేశారు.ప్రమాదంలో మృతి చెందిన వారిలో ఇప్పటివరకు 31 మందిని అధికారులు గుర్తించారు. ప్రమాదం తర్వాత కన్పించకుండా పోయిన మరో 9 మంది ఆచూకీ కోసం బాధిత కుటుంబ సభ్యులు దీనంగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటి వరకు ఆస్పత్రి నుంచి 12 మంది డిశ్చార్జ్ కాగా.. 23 మంది చికిత్స పొందుతున్నారని అధికారులు తెలిపారు.మరోవైపు సిగాచీ పరిశ్రమలో ప్రమాదం జరిగిన స్థలాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు నేతృత్వంలోని కమిటీ పరిశీలించింది. రెవెన్యూ, పరిశ్రమలు, కార్మిక, అగ్నిమాపక, ఆరోగ్యశాఖ కార్యదర్శులతో కలిసి, సీఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ ఘటనపై ఏర్పాటుచేసిన నిపుణుల కమిటి, గురువారం క్షేత్రస్థాయి పరిశీలన చేయగా, హైలెవల్ కమిటీ అధికారులు పరిస్థితులను ప్రత్యక్షంగా చూశారు. డ్రయర్, రియాక్టర్‌లను పరిశీలించి తాము గుర్తించిన నిర్వహణ, భద్రత లోపాలను గుర్తించారు. నిపుణుల కమిటీ తెలిపిన లోపాలపై వివరణ ఇవ్వాలని కంపెనీ ప్రతినిధులను హైలెవెల్ కమిటీ కోరింది. అయితే దీనిపై పూర్తిస్థాయి వివరాలు అందించకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసింది.ప్రమాదస్థలికి సమీపంలోని ఐలా భవనంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్ వద్ద బాధితులతో సీఎస్ రామకృష్ణారావుతో పాటు జిల్లా ఉన్నతాధికారులు మాట్లాడారు. హెల్ప్‌డెస్క్ వద్ద తమ వారి ఆచూకీ ఎక్కడని బాధిత కుటుంబసభ్యులు సీఎస్ రామకృష్ణారావుతో మొరపెట్టుకున్నారు. కనిపించకుండా పోయిన 9 మంది ఆచూకీ కనిపెట్టాలని వేడుకున్నారు.డీఎన్?ఏ పరీక్షలు జరుగుతున్నాయని గుర్తించిన వారి మృతదేహాలను అప్పగిస్తామని సీఎస్ వారికి హామీ ఇచ్చారు. మృతదేహాల గుర్తింపు ఆలస్యంగా జరుగుతోందని సీఎస్? దృష్టికి బాధిత కుటుంబ సభ్యులు తీసుకెళ్లారు. టెక్నాలజీని ఉపయోగించి మృతులను గుర్తిస్తున్నామని చెప్పారు. అక్కడే ఉన్న జిల్లా కలెక్టర్?ను మృతదేహాలను తొందరగా గుర్తించాలని బాధిత కుటుంబాలు వేడుకున్నాయి.

## సగం ధరకే కొత్త బైక్

### పత్రాలూ లేకుండా వాహనాలు -పక్క రాష్ట్రాలకు తరలిస్తున్న ముఠా



**టి మీడియా,జూన్ 4,అనంతపురం:** మీకు కొత్త బైక్ కావాలా, అయితే వాటికి సంబంధించిన పేపర్లు అడగకుండా సగం ధరకే తీసుకోండి. రెండు లక్షలు ధర ఉండే బైక్‌ను లక్షకే తీసుకెళ్లండి. పది లక్షల వాహనాన్ని ఐదు లక్షలకే సొంతం చేసుకోండంటూ ఆఫర్స్ ఇస్తున్న ముఠా ఆచూకీని పోలీసులు కనుగొన్నారు. ఫైనాన్స్ కంపెనీలకు నకిలీ పత్రాలు సమర్పించి, ఆయా వాహనాలను పక్క రాష్ట్రాల్లో అమ్ముతున్న వారిని ఒక్కొక్కరుగా అదుపులోకి తీసుకుంటున్నారు. ఈ ముఠా గుట్టురట్టు చేసేందుకు తీవ్రంగా యత్నిస్తున్నారు.వాహన ఫైనాన్స్ సంస్థలను మోసం చేసి కొత్తవాహనాలనుఎత్తుకుపోయేముఠామోసాన్నిఅనంతపురం జిల్లా పోలీసులు గుర్తించారు. ఎస్పీకి వచ్చిన ఫిర్యాదుతో ఆరా తీస్తే ఈ వ్యవహారం బయటపడింది. ఓ ఫైనాన్స్ సంస్థ ఫిర్యాదుతో ఈ నయా మోసం నిగ్గు తేల్చడానికి వారం రోజులుగా పోలీసులు యత్నిస్తున్నారు. నకిలీ ఆధార్, ఇతర పత్రాలతో వాహన ఫైనాన్స్ కంపెనీల నుంచి రుణాలు తీసుకుని వివిధ కంపెనీలకు చెందిన వాహనాలను కొల్లగొట్టినట్లు తెలుస్తోంది. ఒకరి ఫోటో, మరొకరి ఆధార్ నెంబర్ కూడా మార్చారు.

# పడకేసిన పారిశుధ్యం

- కూరగాయల మార్కెట్ వినియోగంలోకి తేవాలి
- వాకిటి శ్రీధర్ డిమాండ్



**టీ మీడియా, జులై 4, వనపర్తి బ్యూరో:** మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు శుక్రవారం 17వార్డులో బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్ ఆధ్వర్యములో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకొని అధికారులతో మాట్లాడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ ప్రత్యేక పరిపాలనలో పారిశుధ్యం పడకేసింది అని విమర్శించారు.కందకం గతములో మురికితో దుర్గంధం వెదజల్లేది అని కందకం పరిశుభ్రం చేసి కోట్ల రూపాయలతో నిరంజన్ రెడ్డి అధునాతనమైన కూరగాయల మార్కెట్, మటన్,చికెన్ మార్కెట్లకు సెల్టర్స్ నిర్మించారని నేటి పాలకుల నిర్లక్ష్యంతో నిరుపయోగంగా మారి అసాంఘిక కార్యక్రమాలు జరుగు తున్నాయని కాబట్టి ప్రభుత్వం,నాయకులు మేల్కొని మార్కెట్ ను అందుబాటులోకి తీసుకు రావాలని అదేవిధంగా 19కోట్లతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కూడా వినియోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.ప్రజలు ఆసరా పింఛన్లు,గ్యాస్ సబ్సిడీ, మహిళలకు 2500,కె.సి.ఆర్ కిట్టు అందడం లేదని వాపోయారు.అడ్డకూలీలను నాయకులు పలకరించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు మహిళలు మాట్లాడుతూ మళ్ళీ కె.సి.ఆర్ పాలన రావాలని కాంగ్రెస్ పార్టీనీ నమ్మి మోస పోయామని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల తరుపున పోరాడేది బి.ఆర్.ఎస్ పార్టీ అని అందుకే రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో వాకిటి.శ్రీధర్, పి.రమేష్ గౌడ్, నందిమల్ల. అశోక్,మాజీ కౌన్సిలర్స్ స్టార్.రహీమ్,బండారు.కృష్ణ,ఉంగ్లం. తిరుమల్ ,నాగన్న యాదవ్,గులాం ఖాదర్ ఖాన్,ఇమ్రాన్, రమేష్ నాయక్,జోహెబ్ హుస్సేన్,బీచ్చుపల్లి యాదవ్,నందిమల్ల. రమేష్, డాక్టర్.డ్యానియల్,నీలస్వామి,మురళీ సాగర్, ఏ.కె.పాషా, ఖాదర్,బెంగాలీ.రఘు,గోకం. శివ, అనపటి. రాము, తోట.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల వంట సిబ్బందికి అందని జీతాలు

### ౦ బంగారం అమ్మి పిల్లలకు కడుపు నింపుతున్నమని ఆవేదన



**టీ మీడియా, జులై 4, వనపర్తి బ్యూరో :** ప్రభుత్వ బడులలో వంట చేసే సిబ్బందితో కష్టం చేయించుకుంటున్నారు కానీ, వారికి బిల్లు ఇవ్వడం లేదు. వంట చేసే వారికి బిల్లులు ఎప్పుడు చెల్లిస్తారు. ముఖ్యమంత్రి వారి బాధలు తీర్చాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేశారు.వనపర్తి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు సందర్శించిన అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో ఉంటే వంట చేసే వారికి 18 నెలలుగా బిల్లులు ఇవ్వకుండా సతాయించడం సభ కాదని, బియ్యం తప్ప మిగతా 32 వస్తువులు వారే తెచ్చుకుని పిల్లల కడుపు నింపుతున్న వంట చేసే మహిళలు తమ ఒంటి మీద ఉన్న బంగారం అమ్ముకోని సామాన్లు తెచ్చి పిల్లలకు కడుపు నింపుతున్నారు. ఈ పని చేయవలసిన ప్రభుత్వం వారితో డబ్బులు పెట్టించి కష్టం చేయించి సంవత్సరాలుగా బిల్లులు ఇవ్వకపోగా వారిని ఇబ్బంది పెట్టడం సరికాదని, వెంటనే వారికి బిల్లును చెల్లించాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి చదివిన వనపర్తి పట్టణంలోని ఇలా ఉంటే మిగతా జిల్లాల పరిస్థితి ఏమని ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ విస్మయం వ్యక్తపరిచారు. వెంటనే కలెక్టర్,ఎమ్మెల్యే వనపర్తి లో ఉన్న పాఠశాలల వంట చేస్తున్న సిబ్బందికి బిల్లు చెల్లించాలని లేనిచో, విద్యార్థులు, వంట చేసే సిబ్బంది పలు ఇబ్బందులు పలవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ కొత్తగొల్ల శంకర్, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, రామస్వామి, గంధం భరత్, నాగరాజు, మూర్తి పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెజయప్రదం చేయాలి



**టీ మీడియా,జులై 4,గోదావరిఖని :** జూలై 9 న జరిగే దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల.సీఐటీయూ అనుబంధ సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారంఅర్జీ 1 లోని కాంట్రాక్టు కార్మికుల అడ్డాలపై కరపత్రాలు విడుదల చేస్తూ జూలై 9 న జరుగబోయే దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కాంట్రాక్టు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర కార్యదర్శి వేల్పుల కుమారస్వామి కార్మికులకు పిలుపునిచ్చారు.దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు కార్మికుల హక్కులను తన స్వప్రయోజనాలకు వాడుకోవడానికి తన మిత్రులకు తాకట్టు పెడుతున్నారన్నారు.8గంటల పని దినాన్ని 10 గంటలకు పెంచడానికి మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు.ఇదే జరిగితే రాబోవు కాలంలో కార్మికులు పెట్టుబడిదారులకు,కార్పొరేట్ వ్యక్తులకు కట్టు బానిసలుగా మారాల్సి వస్తుందని అన్నారు. కనీస వేతనాలు లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.వీరికి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్మికులు ఇప్పటి వరకు అనుభవిస్తున్న 29 కార్మిక చట్టాలు మార్చి 4 లేబర్ కోడ్లు అమల్లోకి తీసుకు రావడానికి మోడీ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. మోడీ కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం కలిసి కట్టుగా వ్యతిరేకించాలని కోరారు.అందుకే జూలై 9 కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనిజయప్రదంచేయాలనిపిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలోరాజేందర్, మదు,గౌరీ, శంకర్, చారి,కుమార్,సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం




**టీ మీడియా,జులై 4,గోదావరిఖని :** లింగాపూర్ గ్రామానికి చెందిన ఇరికిల్ల శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో,1995-96 బ్యాచ్ ఏడవ తరగతి విద్యార్థులు మానవత్వం చాటుకున్నారు.తమ బాల్య మిత్రుడి కుటుంబానికి అండగా నిలబడి,చేయి చేయి కలిపి ఎక్కడెక్కడో స్థిర పడ్డవారు సైతం ఆ గ్రామానికి వచ్చి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...శ్రీనివాస్ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని,ఏ కష్టం వచ్చినా తమకు తెలియజేయాలని సూచించారు.స్నేహమంటే మిత్రుడు బతికున్నా లేకున్నా అతని జ్ఞాపకాలను నెమరువేసుకోవడమే కాదని,అతను లేనప్పుడు ఆ కుటుంబానికి చేదోడు వాదోడుగా నిలబడటమే నిజమైన స్నేహమని ఆ చిన్ననాటి మిత్రులు నిరూపించారు.ఈ కార్యక్రమంలో నిమ్మరాజుల రవి,ఎనగందుల సంతోష్,కందుల శ్యామ్,పోరాండ్ల అంజి, కలవల మహేందర్, మోత్కూరి లోకేష్, రాజబాబు,పల్లికొండ రాజేష్,మార్త సుజాత, కల్వల మహేందర్,ముసిపట్ల శ్రీలత నాగమణి,ముదాం వెంకటేష్,దీపక్,కందుల శ్రీలత,రహమత్ ఉన్నిషా,పరంజ్యోతి, మామిడి సంతోష్, ఇరికిల్ల కుమార్,పల్లికొండ విజయలక్ష్మి,కర్ణాల నాగరాజు,బందారపు స్వరూప,ఒరగంటి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## వంగవీటి మోహన రంగా జయంతి

### -పాల్గొన్న బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**టీ మీడియా, జూలై 4,మేడ్చల్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్ లో శ్రీ వంగవీటి మోహన రంగా జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఉత్సవాలల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. మాట్లాడుతూ వంగవీటి మోహన రంగ ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గాజుల సుజాత, మాజీ కోఆప్షన్ సభ్యులు చంద్రగిరి సతీష్, కమిటీ సభ్యులు పృథ్వీ, బోనం నాయుడు, మల్లేశ్వర్ రావు, సుధాకర్, లచ్చిబాబు, జైరాం, రంజిత్, శివ, నాగరాజు, కమిటీ సభ్యులు స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## నీటి సరఫరా పనుల పరిశీలన

### -స్పందించిన అధికారులు



**టీ మీడియా,జులై 4,గోదావరిఖని :** రామగుండం 20వ డివిజన్ లో సంపూ నిర్మాణం జరిగిన మోటార్ పంపు ఏర్పాటు జాప్యం,నీటి సరఫరా లేకపోవడం పై ఫిర్యాదు చేయడంతో మున్సిపల్ కమీషనర్ అరుణ శ్రీ స్పందించారు.శుక్రవారం ప్రధాన నీటి సరఫరా పైప్ నుండి సంపూ లోకి నీటి ని పంపించే పైప్ లైన్ కనెక్షన్ ల ఏర్పాటు పనులు చేపట్టినారు.ఈ పనులను తాజా మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ పరిశీలించారు.సంపూ నుండి ఎస్.టి కాలనీ, భరత్ నగర్ ట్యాంక్ కి, అక్బర్ నగర్ ట్యాంక్ కి నీటి ని పంపింగ్ చేసి,భారత్ నగర్,ఎస్.టి కాలనీ,అక్బర్ నగర్ వాసులకు నీటిని అందించనున్నారు.ఈ పనులను మున్సిపల్ అధికారులు,మిషన్ భగీరథ అధికారులు పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కన్నూరి సతీష్ కుమార్ మాట్లాడుతూ...సంపూ నిర్మాణంతో భరత్ నగర్,ఎస్.టి కాలనీ మరియు అక్బర్ నగర్ వాసులకు మంచి నీటి సమస్య తీరనున్నదని,ఈ సంపూ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు సహరిస్తున్న కమీషనర్ అరుణ శ్రీ,మున్సిపల్ ఇంజనీర్ల కు, మిషన్ భగీరథ అధికారులకు, ప్రత్యేక చోరువ చూపుతున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కు కృతజ్ఞతలు ప్రత్యేక శ్రద్ధతో సమస్య పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.



## ఆర్టిసి ప్యాకేజీ కరపత్రం ఆవిష్కరణ

### డిపో మేనేజర్ నాగభూషణం

**టీ మీడియా,జూలై 4,గోదావరిఖని :** గోదావరిఖని డిపో నుండి పలు ఆధ్యాత్మిక క్షేత్రాలకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులు ఏర్పాటు చేయుచున్నట్లు డిపో మేనేజర్ నాగభూషణం ఒక ప్రకటనలో తెలిపారు. ఆషాడ మాసం సందర్భంగా..ఆర్ టి సి ఈనెల నుండి,ప్రత్యేక టూర్ ప్యాకేజీలు అందిస్తుందని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకుని, ఆర్టీసీకి చేయూత అందించాలని ఆర్ టీ సి డి.ఎం నాగభూషణం తెలిపారు.దీనికి సంబంధించిన,ప్యాకేజీ టూర్స్ కరపత్రాన్ని కే. సంతోష్ రెడ్డి ఎం.వీ.ఐ. రామగుండం,డి.ఎం నాగభూషణం,ఆఫీస్ అధికారులు,ప్రముఖులు కలసి,కరపత్రాన్ని శుక్రవారం గోదావరిఖని బస్టాండ్ ఆవరణలో ఆవిష్కరించారు.డిఎం మాట్లాడుతూ...గోదావరిఖని నుండి అనేక పుణ్యక్షేత్రాలకు ఆర్టీసీ టూర్,ప్యాకేజీలు భక్తుల సౌకర్యార్థం నడపబడతాయని ఆయన తెలిపారు.అన్నవరం, యాదగిరిగుట్ట,శ్రీశైలం కాణిపాకం,తిరుపతి,ఇలా అనేక పుణ్యక్షేత్రాలకు సూపర్ లగ్జరీ బస్సులు, ఏసీ రాజధాని బస్సులు, భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక టూర్ ప్యాకేజీలు,నడపబడుతాయి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కే.సంతోష్ రెడ్డి,ఎం.వీ.ఐ రామగుండం, బస్ స్టేషన్ మేనేజర్ అమృత,ఆర్టీసీ అధికారులు,కండక్టర్లు డ్రైవర్లు,సెక్యూరిటీ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడుపై కి ఫిర్యాదు

### ౦ విద్యార్థి సమాఖ్య అధ్యక్షులు శివనాయక్



**టీ మీడియా, జులై 4, వనపర్తి బ్యూరో :** ఇటీవల డిప్యూటేషన్ పై వనపర్తి జిల్లా పరిషత్ పాఠశాలకు వచ్చిన విషయము అందరికీ తెలిసిందే అయితే ఇతను ఉపాధ్యాయ ప్రధాన సంఘానికి వనపర్తి జిల్లా నాయకునిగా బాధ్యతగా ఉన్నాడు. ఇతను రాష్ట్ర విద్యా సెక్రటేరియట్ కార్యాలయం నుండి తనకు ఉద్యోగ బదిలీలో అన్యాయం జరిగిందని నెపంతో రాష్ట్రంలో ఉన్న ఒక ప్రధాన సంఘం ఉపాధ్యాయ నాయకున్ని పట్టుకొని నాకు డిప్యూటేషన్ పై వనపర్తి జిల్లా పరిషత్ కు చేయాలని ప్రయత్నం చేసుకొని ఇక్కడికి బదిలీపై వచ్చాడు. ఈయనకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తోడై మంత్రి జూపల్లి కృష్ణారావును కలుసుకొని డిప్యూటేషన్ పై రిలీవ్ చేయడం లేదని మంత్రితో మాట్లాడి మొరపెట్టుకున్నారు దానితో ఆయన పెద్దమనసు ఇక్కడ ఉన్న బీసీ. ఎస్సీ. పిల్లలు ఏమైనా పరవాలేదు అని గ్రహించి మంత్రి వనపర్తి డి.ఇ.ఓ కు ఫోన్ ద్వారా ఇతను డిప్యూటేషన్ పై బదిలీ అయితే ఎందుకు రిలీవ్ చేస్తలేరు అని ఆయనను గట్టిగా మందలించి ఆ ఉపాధ్యాయుని రిలీవ్ చేయడానికి ప్రయత్నం చేశారు. ని వనపర్తి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఐదు మంది ఇంగ్లీష్ ఉపాధ్యాయులు ఉన్నారు. అదనంగా ఈయనతో ఆరు మంది అవుతున్నారు అక్కడ ఇంగ్లీష్ సబ్జెక్టుకు అవసరం లేదు కాబట్టి మంత్రి తక్షణమే స్పందించి రిలీవ్ పై వెళ్లిన ఆ ఉపాధ్యాయుని యధా స్థానానికి తీసుకురావాలని వనపర్తి జిల్లా విద్యాధికారికి బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివనాయక్ ఫిర్యాదు చేశారు.

## ప్రాజెక్టు ప్రమాదంలో ఉంది



**టీ మీడియా, జులై 4, ఆత్మకూరు :** వనపర్తి జిల్లా అమరచింత మండలం జూరాల ప్రాజెక్టులో తెగిన రోప్ వే తాడులను పరిశీంలించిన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, ఆయన మాట్లాడుతూ జూరాల ప్రజలకు ఎలాంటి ప్రమాదం లేదు అనేది అవాస్తవమని, లక్ష క్యూసెక్కుల నీరు వస్తేనే గేట్లు లీకేజీలు, రోపులు తెగిపోయినవి, అలాంటిది 12 లక్షల క్యూసెక్కుల నీరు వస్తే పరిస్థితి ఊహించలేమని, మంత్రులు పర్యటనలు చేసి వాస్తవాలు చెబుతున్నారని, ఈ విషయంపై ముఖ్యమంత్రిని కలిసి ఈ విషయంపై చర్చిస్తామని ముఖ్యమంత్రి స్పందించకపోతే ఈ విషయంపై ఉద్దీతం ఉదృతం చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు



## ఆశ్రమ పిల్లలకు అండగా ఉంటాం

### -పుట్టిన రోజు సందర్బంగా చెక్ అందజేత

**టీ మీడియా,జులై 4,గోదావరిఖని :** రామగుండం లోని తబితా ఆశ్రమంలో శుక్రవారం పూలవేణి క్రాంతికుమార్ అనిత దంపతుల కుమార్తె మహాలక్ష్మి,పుట్టిన రోజు సందర్భంగా పిల్లల మధ్య వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆశ్రమ చిన్నారులకు నూతన బట్టలు,భోజనం ఏర్పాటు చేయడం జరిగిందని,అలాగే తబితా ఆశ్రమం అభివృద్ధి కోసం రూపాయలు 50,000/- (యాభై వేల చెక్) ను ఆశ్రమ నిర్వాహకులు భూక్యా వీరేందందర్ నాయక్,విమల దంపతులకు అందించిన్నారు.తబితా ఆశ్రమానికి మా వంతుగా నిరంతరం సహాయ సహకారాలు ఉంటాయని క్రాంతి కుమార్ తేలిపారు.మొదటి నుండి ఆశ్రమ అభివృద్ధి కి సహాయం చేస్తున్న క్రాంతి కుమార్ అన్న దంపతులకు ఆశ్రమ నిర్వాహకులు ధన్యవాదములు తెలియజేసినారు.ఈ కార్యక్రమం లో వారి బంధువులు,మిత్రులు పాల్గొన్నారు.

# విపత్తుల నష్టాల తగ్గింపుకు సన్నద్ధం



అథారిటీ సమావేశం నిర్వహించారు.గత సంవత్సరం వచ్చిన భారీ వరదలు, విపత్తుల నిర్వహణ కోసం జిల్లాలో చేసిన ఏర్పాట్లు, ప్రణాళిక తదితర అంశాలను కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. విపత్తుల సమయంలో రెవెన్యూ, నీటి పారుదల, మున్సిపల్, పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్య, పశు సంవర్ధక శాఖలు వారి పరిధిలో చేపట్టిన పనుల గురించి వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి గత ఏడాది 24 గంటల వ్యవధిలో ఖమ్మం నగర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వరదలు వచ్చాయని అన్నారు.

ప్రస్తుత సంవత్సరం వరద విపత్తు నిర్వహణకు మరింత పకడ్బందీగా సన్నద్ధం అయ్యామని, నీటి వనరుల, వర్షాభావ పరిస్థితులను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తున్నామని, వరద ఉధృతి అంచనాలను సమర్థవంతంగా తెలుసుకుంటూ, విపత్కర పరిస్థితుల్లో ముంపు, లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వేగవంతంగా తరలించేందుకు రెవెన్యూ, పోలీస్, ఇతర శాఖల అధికారులు, ఆపద మిత్ర వాలంటీర్లను సన్నద్ధం చేశామని అన్నారు. నివాస సమీపంలోనే సురక్షిత ప్రాంతాలను రెస్క్యూ కేంద్రాలుగా ఏర్పాటు చేస్తున్నామని, రిలీఫ్ సెంటర్ లలో ప్రజలకు అవసరమైన అన్ని వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఖమ్మం అర్బన్, రూరల్ ప్రాంతాలలో వరద ప్రభావిత ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రజలకు విపత్తు నిర్వహణ పట్ల అవగాహన కల్పించామని అన్నారు. వరద విపత్తు సమయంలో సహాయం కోసం ప్రజలు నేరుగా సంప్రదించేందుకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశామని అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 300 పైగా ఆపద మిత్రలకు, స్థానిక కార్పోరేటర్ లు, ప్రజా ప్రతినిధులకు డిజాస్టర్ మేనేజ్మెంట్ పై అవగాహన కల్పించామని అన్నారు. వరద రాకముందే యుద్ధ ప్రాతిపదికన లోతట్టు ప్రాంతాల ప్రజల తరలింపుకు చర్యలు చేపట్టామని, వరద ప్రభావిత ప్రాంతాలలో ఆపద మిత్రలను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. జిల్లాలో నీటి వనరుల్లో 75 శాతం మాత్రమే నిండి ఉండేలా చూస్తున్నామని, ఎక్కడా చెరువు కట్టలు కొట్టుకొని పోకుండా చూస్తున్నామని అన్నారుఆకేరు, మున్నేరు నదులలో వాటర్ గేజ్ లను ఏర్పాటు చేసి నిరంతరం మానిటరింగ్ చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎన్.డి.ఎం.ఏ. జాయింట్ అడ్వైజర్ నావల్ ప్రకాష్ మాట్లాడుతూలి నీటి వనరులు, చెరువులు, చెక్ డ్యాంల వద్ద అవసరమైన చోట పూడికతీత పనులు చేపట్టాలని అన్నారు. అక్రమ నిర్మాణాలు ఉన్నాయా, నీటి ప్రవాహానికి ఆటంకం కలిగిస్తున్నాయ అని చెక్ చేసుకోవాలని అన్నారు. అన్ని రకాల ప్రమాదాలకు ఒకే వేదిక నుంచి సమాచారం అందించేలా చూడాలని అన్నారు.

ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూలి నగరంలో మురికి కాల్వల, నాలాలను పూర్తి స్థాయిలో పూడీక తీత తీశామని అన్నారు. ప్రకాష్ నగర్ చెక్ డాం ఎత్తు తగ్గింపుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూలి వరదల సమయంలో అంటువ్యాధులు ప్రభలకుండా పటిష్ట చర్యలు చేపట్టేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించుకున్నామని అన్నారు. .ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, సిపిఓ ఏ. శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి. పుల్లయ్య, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, ఇరిగేషన్ ఎస్.ఈ. ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లాలోని తహశీల్దార్లు, ఎంపిడివో లు, ఆపద మిత్రలు, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా
# 9 న దేశవ్యాప్త సమ్మె

**- తమ్మినేని**



**టీ మీడియా, జులై 4,ఖమ్మంబ్యూరో :** జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. స్థానిక సుందరయ్య భవనంలో జరిగిన ప్రజాసంఘాల ఐక్యవేదిక సమావేశం సిఐటియు జిల్లా కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం పాల్గొని మాట్లాడుతూ మోడీ పాలనలో గత 10 ఏళ్ళుగా స్వదేశీ, విదేశీ పారిశ్రామికవేత్తల ఆర్థిక ప్రయోజనాల కోసం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, 4 లేబర్ కోడ్లను తెచ్చారు. 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పొడిగించేందుకు, పని భారం పెంచేందుకు శ్రీకారం చుట్టారని యూనియన్లు పెట్టుకునే హక్కును నిరాకరిస్తున్నారని కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనాలివ్వాలన్న చట్టబద్ధ ఆదేశాలను, న్యాయస్థానాల తీర్పులను బుట్టదాఖలు చేస్తున్నారని వారు విమర్శించారు. కార్మిక సంక్షేమం, సాంఘిక భద్రత, ఉపాధి, ఉద్యోగ రక్షణ లేకుండా పోతున్నాయి. దేశంలో నయా ఉదారవాద విధానాలు, సంస్కరణల అమలు వల్ల ఆర్థిక అసమానతలు తీవ్రమౌతున్నాయి. ఆర్థిక మాంద్యం మరింత ఉధృతం అవుతుంది. ఉపాధి కల్పన స్థంబించి నిరుద్యోగం పెరిగింది. సంపద కొద్దిమంది సంపన్నుల వద్ద పోగుపడుతుంది. సంపద 40 శాతానికి పైగా 1శాతం సంపన్నుల వశం అవుతుంది. ఒక్క సంవత్సరంలోనే శతకోటీశ్వరుల సంఖ్య 102 మంది నుండి 166 మందికి పెరిగిందని వారు పేర్కొన్నారు. దీనికి భిన్నంగా 23 కోట్ల మంది ప్రజలు ఆకలి,దారిద్ర్యంలోకి దిగజారారు. కార్మికవర్గంతో పాటు రైతు - వ్యవసాయ కార్మికులు, సామాన్య ప్రజలు సైతం దోపిడీకి గురౌతున్నారు. దీంతోపాటు పాలక వర్గాలు కులం, మతం, ప్రాంతం, లింగం, జాతి, భాష తదితర భావోద్వేగాలను ఉపయోగించుకుంటూ కార్మిక వర్గ ఐక్యతను విచ్ఛిన్నం చేస్తూ ఆర్థిక ప్రయోజనాలతో పాటు రాజకీయ ప్రయోజనం కూడా పొందుతున్నారు. మోడీ ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థల వాటాల విక్రయంతో పాటు ఆ సంస్థల మిగులు భూములను అమ్మడానికి బరితెగించింది. ఉద్యోగుల భవిష్యనిధి (పి.ఎఫ్) పై వడ్డీ తగ్గించాలనే ప్రతిపాదనలు చేసింది. పి.ఎఫ్ నిధులతో సహాఇన్సూరెన్స్, బ్యాంకింగ్ లలో వాటాలను షేర్ మార్కెట్లో పెట్టి ఆదానీ లాంటి కార్పొరేట్స్కు లబ్ధిచేకూరేలా నిర్ణయించింది. విలువైన జాతీయ రహదారులు, రైల్వే స్టేషన్లు, రైళ్ళు, స్టేషన్లు, గ్యాస్ పైపైన్లు తన అనుయాయులకు కట్టబెడుతూ దేశ సంపదను లూటీ చేస్తున్నది.మోడీ ప్రభుత్వ కార్పొరేట్ సంస్థల అనుకూల విధానాల వల్ల కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల ప్రయోజనాలు తీవ్రంగా దెబ్బ తింటున్నాయని దేశ రైతాంగం ఏడాదికి పైగా చేసిన సమరశీల పోరాట ధాటికి తలొగ్గి కేంద్ర ప్రభుత్వం 3 వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించి సంవత్సరం దాటింది. అయినా దొడ్డి దారిన అవే విధానాలను ఏకపక్షంగా అమలు చేస్తున్నది. విదేశీ, స్వదేశీ బహుళజాతి సంస్థల ప్రయోజనాల కోసం కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తున్నది. దేశంలో వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాలు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నప్పటికీ మోడీ సర్కారుకు పట్టడం లేదు. పేదరికం, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం తీవ్ర సమస్యలుగా దేశ ప్రజలను పట్టి పీడిస్తున్నాయి. దేశంలో బిజెపి పాలన అధ్వాన్నంగా తయారైంది. ప్రపంచ దేశాల ముందు భారతదేశ ప్రతిష్ట మంటగలిసిపోతున్నా స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల్లో మత విద్వేషాన్ని రెచ్చగొడుతున్నదని ఈ కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జులై 9న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని ప్రతి గ్రామంలో నిరసన కార్యక్రమం నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోన్నం వెంకటేశ్వరావు ఐద్వారాష్ట్ర నాయకులు బుగ్గవీటి సరళ,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ బొంతు రాంబాబు సిఐటియు జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణువర్ధన్ ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మెరుగు రమణ బండి పద్మ వ్యసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగుసత్యనారాయణ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రభాకర్. బషీరుద్దీన్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టీ. ప్రవీణ్, పి. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు%---



## జూరాల ప్రాజెక్టుకు భారీ వరద

**టీ మీడియా ,జూన్ 4, ఆత్మకూరు :**వనపర్తి జిల్లా అమరచింత మండలం జూరాల ప్రాజెక్ట్ కు భారీగా కొనసాగుతున్న వరద. కర్ణాటక రాష్ట్రంలో పడుతున్న వర్షాలకు ఆల్మట్టి డ్యాం నుండి భారీ వరద జూరాలకు వస్తుంది. జూరాల ప్రాజెక్టు ఇన్ ఫ్లో 1,15,000 క్యూసెక్కులు నీరు వస్తుంది. ప్రాజెక్టు నుండి ఔట్ ఫ్లో 1,27,659 క్యూసెక్కుల దిగువకు విడుస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం: 318.516 మీటర్లు, ప్రస్తుత నీటి సామర్థ్యం: 317,680 మీటర్లు, ఎగువ, దిగువ జూరాల జల విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి అవుతుంది ఎగువ జల విద్యుత్ కేంద్రంలో 5 యూనిట్లలో ఉత్పత్తి అవుతుంది, దిగువ జూరాల జల ఉత్పత్తి కేంద్రంలో 6 యూనిట్ లలో విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది.



## కొణిజేటి రోశయ్య జయంతి

**టీ మీడియా,జూలై 4, గోదావరిఖని:**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,తమిళ నాడు,కర్ణాటక రాష్ట్రాల మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య జయంతి పురస్కరించుకొని, శుక్రవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్,స్థానిక సంస్థలు, కమిషనర్ జె.అరుణ శ్రీ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్,డి ఇ షాభాజ్ సానిటరీ ఇన్స్పెక్టర్ కుమార స్వామి,ఆర్ ఓ ఆంజనేయులు,సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్,ఆర్ఐ శంకర్ రావు,హెల్త్ అసిస్టెంట్ సంపత్,నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శం....

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**టీ మీడియా,జూలై 4, పెద్దపల్లి** :మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య వర్ధంతి ,కొణిజెటి రోశయ్య జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దొడ్డి కొమురయ్య, కొణిజెటి రోశయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ...దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేల రాలిన తొలి అమరుడని,నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు ప్రాణాలు పణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని,ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు.కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక శాఖ మంత్రిగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మర్రి చెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి, వైయస్సార్ హయాంలో ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేశారని,ఆర్థిక శాఖ తోపాటు రోడ్లు భవనాలు రవాణా శాఖ మంత్రిగా, హౌసింగ్ శాఖ మంత్రిగా, విద్యుత్ శాఖ మంత్రిగా, హోమ్ మినిస్టర్, వైద్య ఆరోగ్యం,విద్యాశాఖ మంత్రిగా కూడా కొంతకాలం తన సేవలు అందించారని, వైయస్సార్ హఠాన్మరణం తర్వాత ముఖ్యమంత్రి గా కొంత కాలం సేవలు అందించారని అనంతరం తమిళనాడు గవర్నర్ గా పని చేసారని తెలిపారు.మహనీయులను ఒక కులానికో,ఒక వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి,జిల్లా యువజన క్రీడ శాఖ అధికారి సురేష్,ఇతర జిల్లా అధికారులు,కలెక్టరెట్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## సమ్మేళన సభకు కొలన్ హన్మంత్ రెడ్డి,



**టీ మీడియా, జులై 4,వేడ్చల్:**కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మ చౌరస్తా లోని ఫంక్షన్ హాల్ నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ముఖ్య అతిథులుగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియం లో నిర్వహిస్తున్న సంవిధాన్ సభకు బయలుదేరిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ%శీ% నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు వెళ్లిన్నారు.

## ఉత్తమ విలువలు కలిగిన మహనీయుడు

- **మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య**
- **పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**



**టీ మీడియా,జులై 4,గోదావరిఖని** :ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 50 ఏళ్లు క్రియాశీల రాజకీయాల్లో చురుగ్గా ఉన్నా వివాద రహితుడిగా పేరు పొందారని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు.కొణిజేటి రోశయ్య 92వ. జయంతి వేడుకలు రామగుండం పోలీస్ కమీషనరేటులో ఘనంగా జరిగాయి.రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా కొణిజేటి రోశయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ...ఎంతో గొప్ప వ్యక్తిత్వం ఎన్నో పదవులు ఉత్తమ విలువలతో ఆ పదవులకే వన్నెతెచ్చిన రాజకీయ దురంధరుడు రోశయ్య అని అన్నారు. తెలుగు రాష్ట్ర రాజకీయాల్లో అందరివాడు,ఉమ్మడి రాష్ట్రంలో 16 సార్లు ఆర్థిక మంత్రి హోదాలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత రోశయ్య దక్కించుకున్నారని,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రాజీనామా చేసిన తర్వాత తమిళనాడు గవర్నర్గా రోశయ్య సేవలు అందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్,భీమేశ్,సిసి ఆర్ బి ఇన్స్పెక్టర్ సతీష్,ఎ ఓ శ్రీనివాస్,సూపరిన్ డింట్ లు సందీప్,ఇంద్రసేనా రెడ్డి, సంధ్య,ఆర్ఐ లు దామోదర్,వామన మూర్తి, మల్లేశం,సిసి హరీష్,సీపీఓ సిబ్బంది,వివిధ వింగ్స్ సిబ్బంది,అర్మ్డ్, స్పెషల్ పార్టీ, తదితరులు పాల్గొన్నారు.



## నూతన వార్డెన్ లకు సన్మానం

**టీ మీడియా, జులై 4, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా కేంద్రంలో ఎస్సీ అభివృద్ధి శాఖకు నూతనంగా విచ్చేసిన ఏడుగురు వసతి గృహ సంక్షేమ అధికారులకు శుక్రవారం స్వాగతం పలుకుతూ కార్యక్రమం ఏర్పాటు చేశారు. వనపర్తి జిల్లాకు వచ్చిన కొత్త వార్డెన్స్ స్వాగతం పలుకుతూ సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లాలో పనిచేసే వివిధ హాస్టల్ వార్డెన్లు, మాజీ ఎస్టీ ఎస్టీ మానిటర్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## చెత్త సేకరణ - వ్యర్థాలపై అవగాహన

**టీమీడియా,జూలై 4, ఆత్మకూర్:**వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీ లోవంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో శనివారం తడి చెత్త పొడి చెత్త సేకరణ వ్యర్థాలపై అవగాహన కార్యక్రమం కార్యక్రమం నిర్వహించారు. ఇంట్లో తడి చెత్త ఒక డబ్బాలో పడి చెత్త కూడా బాలు వేయాలని దోమల లార్వా పెరగడానికి అవకాశం ఉన్నందున కూలర్ లలో,పాత టైర్ లలో,కొబ్బరి చిప్పలలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని స్థానికులకు అవగాహన కల్పించారు. వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, ఆవరణ అంతా శుభ్రం చేయించారు. ముళ్ళ చెట్లు,పొదల తొలగింపు పనులను మున్సిపల్ కమిషనర్ చికెనే శశిధర్, మున్సిపాలిటీ సిబ్బంది, వార్డు ఆఫీసర్లు, మెప్మా, ఆర్పీలు పరిశీలించారు.

## నగర పాలక సంస్థ ఆద్వర్యంలో డ్రై డే ఫ్రై డే






**టీమీడియా,జూలై 4, గోదావరిఖని :**వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో అన్ని డివిజన్ లలో శుక్రవారం డ్రై డే ఫ్రై డే కార్యక్రమం నిర్వహించారు.గంగా నగర్ లో నిర్వహించిన డ్రై డే ఫ్రై డే కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి మాట్లాడుతూ...దోమల లార్వా పెరగడానికి అవకాశం ఉన్నందున కూలర్ లలో,పాత టైర్ లలో,కొబ్బరి చిప్పలలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని స్థానికులకు అవగాహన కల్పించారు.ఫైవ్ ఇంక్ లైన్ ప్రాంతంలో ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని డిప్యూటీ కమిషనర్ సందర్శించారు. వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని అన్నారు.సమీప%శీ%లోని 5 ఇంక్ లైన్ పార్క్ ప్రజా మరుగు దొడ్డి లో సౌకర్యాలను కూడా ఆయన పరిశీలించారు. ఆవరణ అంతా శుభ్రం చేయించారు.ఆ తరువాత గౌతమి నగర్ రోడ్డులో ముళ్ళ చెట్లు,పొదల తొలగింపు పనులను కూడా ఆయన పరిశీలించారు.వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గుంతలు పూడ్చడం, ఆయిల్ బాల్స్ వేయడం తదితర కార్యక్రమాలు కూడా చేపట్టారు.ఈ కార్యక్రమాల్లో సానిటరీ ఇన్స్పెక్టర్ కుమార స్వామి, వార్డు అధికారులు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్,ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్,ఆర్ పి లు,సానిటరీ జవాన్లు పాల్గొన్నారు.

### ఆగస్టు 15 నాటికి
## 15 లక్షల బంగారు కుటుంబాలు

- **-స్వర్ణాంధ్ర-పీ4 ఫౌండేషన్ సమావేశం**
- **చేసిన సీఎం చంద్రబాబు**



**టి మీడియా,జూన్ 4,అమరావతీ బ్యూరో :** ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో సచివాలయంలో స్వర్ణాంధ్ర-%పా%4 ఫౌండేషన్ తొలి జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. జూమ్ ద్వారా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. పీ-4 పథకం సమర్థవంతంగా అమలుకు రెండు కమిటీల ఏర్పాటుకు నిర్ణయించారు.స్వర్ణాంధ్ర - పీ4 లోగో ఖరారు: పీ-4 అమలు, పర్యవేక్షణ కోసం జిల్లా, నియోజకవర్గ స్థాయి ఛాప్టర్లు ఏర్పాటుకు ఆదేశాలు ఇచ్చారు. కమిటీల్లో ఇన్ఛార్జ్ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా, నియోజకవర్గం స్థాయి అధికారులు సభ్యులుగా ఉన్నారు. పీ-4 లోగోను సీఎం చంద్రబాబు ఖరారు చేశారు. ఆగస్టు 15వ తేదీ నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను, లక్ష మంది మార్గదర్శకులను టార్గెట్ గుర్తించాలని సూచించారు. పీ-4 అమల్లో బాపట్ల జిల్లా నెంబర్-1 ఉంది. పీ-4 పథకం అమలుపై ప్రజల్లో ఉన్న సందేహాలను సీఎం దృష్టికి ఎమ్మెల్యేలు తెచ్చారు.పీ-4 వల్ల సంక్షేమ పథకాల్లో కోత ఉండదని, ఇది సంక్షేమానికి అదనమని స్పష్టం చేశారు. పీ-4 పథకంపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాలని చంద్రబాబు ఆదేశించారు. బంగారు కుటుంబాలకు సరైన సమయంలో సహకారం, నిరంతర గైడెన్స్ ఇవ్వడమనేది మార్గదర్శకులు బాధ్యతగా తీసుకోవాలని సూచించారు.అసలు ఏంటీ %పా%4 కార్యక్రమం: పేద ప్రజల బాగుకు మార్గదర్శి-బంగారు కుటుంబం నినాదంతో సీఎం చంద్రబాబు %పా%4 విధానానికి శ్రీకారం చుట్టారు. ఎన్నికల హామీ అయిన పేదరిక నిర్మూలన లక్ష్యంలో భాగంగా ఈ ఏడాది ఉగాది రోజున లాంఛనంగా ప్రారంభించారు. ప్రభుత్వం, ప్రవేటు, ప్రజలు భాగస్వాములై సమాజంలోని పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పనిచేయడమే ఈ %పా%4 కార్యక్రమం ముఖ్యోద్దేశం. సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న 10% మంది అట్టడుగున ఉన్న 20% మంది పేదలను దత్తత తీసుకుని వారికి అండగా నిలిచి పేదరికం నుంచి పైకి తీసుకురావాలనేది ఈ పథకం ఆశయంగా సీఎం చంద్రబాబు చెప్పారు. రాష్ట్ర ప్రగతిలో ప్రజల భాగస్వామ్యం సైతం ఉంటే అద్భుత ఫలితాలు సాధించవచ్చనేది చంద్రబాబు ఆలోచన.రాష్ట్రంలోని స్థితిమంతులు, ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన ధనవంతులు కలిసి తమ గ్రామంలో పేద కుటుంబాలకు ఎలా ఉపయోగపడవచ్చో అనేదే %పా%4 విధానం. స్థానిక అభివృద్దిలో ప్రవాసాంధ్రుల భాగస్వామ్యం, సొంత గ్రామానికి మేలు చేయాలన్న స్ఫూర్తి రగిలించేందుకు ప్రభుత్వం వారధిలా పనిచేస్తోంది. అట్టడుగున ఉన్న ప్రజలకు సంపన్న కుటుంబాల సాయం అందించడమే లక్ష్యంగా %పా%4 కార్యక్రమం సాగుతోంది. లబ్ధి పొందేవారిని 'బంగారు కుటుంబంగా, సాయం చేసే వారిని 'మార్గదర్శి'గా పిలిస్తున్నారు. పీ4కి, ప్రభుత్వ పథకాల అమలుకు ఎలాంటి సంబంధం లేదు.